## ధైర్యశాలి సంగబత్తుల వెంకటరెడ్డి



సంస్మరణ సభలో సిపిఐ నేతలు

8 లో



# ప్రజాపక్షం

PRAJAPAKSHAM

స్తంభాద్రి భద్రాద్రి

శుక్రవారం | 10 | మే | 2024

పేజీలు 8


# ప్రచారానికి.. మిగిలింది ఒక్కరోజే...







**-గెలుపు ధీమాలో కాంగ్రెస్**
**-మరో విజయం కోసం బిఆర్ఎస్**
**-గౌరవ ప్రదమైన ఓట్ల కోసం కమలం**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పార్లమెంటు ఎన్నికల ప్రచారం ముగింపు దశకు వచ్చిన నేపథ్యంలో ప్రధాన పార్టీలుగా తలపడుతున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ లు ప్రచారాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లాయి. గౌరవ ప్రధమైన ఓట్ల కోసం బిజెపి కూడా తనదైన పద్ధతిలో ప్రచారం నిర్వహిస్తుంది. గత శాసన సభ ఎన్నికల ఫలితాల దృష్ట్యా కాంగ్రెస్ నేతలు గెలుపు ధీమాలో ఉన్నారు. ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఏడు శాసన సభ

మిగతా 2లో..

## ప్రజాక్షేత్రంలో ఉండే పార్టీ సిపిఐ

**-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**
**-కూనంనేని సమక్షంలో 130 కుటుంబాలు సిపిఐలో చేరిక**



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లిః** లక్ష్మీ దేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామ పంచాయతీకి చెందిన లగడపాటి రమేష్‌చంద్, తేలిక పుల్లయ్య, గంపల రవీందర్, సుజాతనగర్ మండలం కోమటిపల్లి గ్రామపంచాయతీకి చెందిన మూడ్ భీమ్లా, కొర్ర శ్రీను, బాబూలాల్, కొత్తగూడెం మున్సిపాలిటీ 28, 30వ వార్డులకు చెందిన దాసరి శ్రీను, జె.శ్రీనివాస్, తాడూరి రుక్మిణి, కోరి దేవి, సాగరపు వెంకటలక్ష్మి నేతృత్వంలో మూడు ప్రాంతాలకు చెందిన 130 కుటుంబాలు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా సమక్షంలో గురువారం శేషగిరిభవన్‌లో జరిగిన సమావేశంలో సిపిఐ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ప్రాథమిక సభ్యత్వాన్ని నాయకులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుండి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ఏకైక అజెండా అని అందు కోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జక్కుల రాములు, గెద్దా నగేష్, పిడుగు శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పల్లపోతు సాయికుమార్, తాళ్ళ వెంకటేశ్వరరావు, యూసఫ్, బానోతు గోవిందు, బత్తుల నరేష్, నేరెళ్ళ రమేష్, రత్నకుమారి, భూక్యా శ్రీను, మంగియా తదితరులు పాల్గొన్నారు.

## కంచుకోటలో కాంగ్రెస్‌కు మరో విజయం అందిద్దాం

**-భారీ మెజార్టీతో రఘురాంరెడ్డిని గెలిపిద్దాం**
**-అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే**
**-మధిర ప్రచార సభల్లో మంత్రులు భట్టి, పొంగులేటి**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మంజిల్లా కాంగ్రెస్‌కు కంచుకోట అని మిత్ర పక్షాల సహకారంతో కాంగ్రెస్ కంచుకోటలో మరో అపురూప విజయాన్ని అందిద్దామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దోపిడీ మాత్రమే జరిగిందని వారు తెలిపారు. గురువారం కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఎర్రుపాలెం, మధిర

మిగతా 2లో..

## కాంగ్రెస్‌వి మోసపూరిత వాగ్దానాలు

**-తెలంగాణకు బిఆర్ఎస్సే శ్రీరామ రక్ష**
**-నామను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**
**-ప్రచారంలో మాజీ మంత్రి పువ్వాడ, ఎంపి వద్దిరాజు**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ మోస పూరిత వాగ్దానాలు నమ్మి ప్రజలు మోసపోయారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల కాలంలోనే కాంగ్రెస్ పట్ల ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చిందన్నారు. బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ గురువారం రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో, ఖమ్మం నగరంలోని ఖానాపురం సెంటర్‌లో జరిగిన కార్నర్ మీటింగ్ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపి వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కేసిఆర్, బిఆర్ఎస్సే

మిగతా 2లో..

## తండ్రితో సరదాగా వెళ్లి .. అనంత లోకాలకు...

**మున్నేటిలో పడి ముగ్గురు విద్యార్థులు మృతి**
**-మిన్నంటిన రోదనలు**
**-బాధిత కుటుంబాలకు సిపిఐ నేతల పరామర్శ**







**ప్రజాపక్షం/ ఖమ్మం :** వేసవి కాలం మిట్ట మధ్యాహ్నం ఆట విడుపుగా మున్నేరులో చేపలు పడదామని ఆటో డ్రైవర్‌గా జీవించే తండ్రి ఆటో వేసుకుని బయలు దేరాడు. మేము వస్తామంటూ ఆయన ఇద్దరు కొడుకులు

మిగతా 2లో..

# ప్రచారానికి.. మిగిలింది ఒక్కరోజే...

(మొదటిపేజీ తరువాయి)
నియోజక వర్గాలు ఉండగా ఆరింటిలో కాంగ్రెస్, మరో స్థానంలో కాంగ్రెస్ మిత్రపక్షమైన సిపిఐ శాసన సభ్యులు ఉన్నారు. ముగ్గురు మంత్రులు ఉండడం కాంగ్రెస్‌కు సానుకూల వాతావరణం ఉండడంతో ఇక ఓట్ల లెక్కింపే తరువాయి గెలుపు తథ్యమన్న భావనలో కాంగ్రెస్ ఉంది. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వియ్యంకుడు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉండడం రామసహాయం రఘురాంరెడ్డిని కూడా ఖమ్మంజిల్లాతో అనుబంధం ఉన్న రాజకీయ కుటుంబం కావడం ఖర్చు విషయంలో వెనకాడరన్న ఒక భావన కాంగ్రెస్ గెలుపు ధీమాకు కారణమవుతుంది. వరుస చెరికలు కూడా కాంగ్రెస్‌కు ఊతమిస్తున్నాయి. ఇదిలా ఉండగా మరో గెలుపు కోసం బిఆర్ఎస్ శక్తియుక్తులు ఒడ్డుతుంది. 2019 ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి గెలిచిన సిట్టింగ్ ఎంపి నామ నాగేశ్వరరావుకే అవకాశం ఇచ్చారు. నామ ఈ నియోజక వర్గానికి చిరపరిచితుడు కావడం గతంలో రెండు సార్లు గెలిచి ఉండడం, వివాద రహితుడిగా పేరుండడం కొంత సానుకూలతను ఇచ్చిన రాష్ట్రంలో అధికారం కోల్పోవడం ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకత్వం కాంగ్రెస్ వైపు వెళ్లడం మరి కొందరు వెళ్లే మార్గంలో ఉండడం ఆ పార్టీకి ఇబ్బందికర పరిస్థితులను తెచ్చిపెట్టింది. మాజీ శాసన సభ్యులు పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం నియోజక వర్గానికి పరిమితమై విస్తృత ప్రచారం చేస్తుండగా ప్రధాన ప్రచార బాధ్యతలను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మోస్తున్నారు. ఒక మాటలో చెప్పాలంటే ఆయన అన్ని తానై వ్యవహరిస్తున్నారు. నాయకుల సమన్వయం మొదలు ప్రచార వ్యవహారాలను కూడా స్వయంగా పరిశీలిస్తున్నారు. జిల్లా అధ్యక్షులు ఎంఎల్‌సి తాతా మధు, మాజీ ఎంఎల్ఎలు సండ్ర వెంకట వీరయ్య, ఉపేందర్‌రెడ్డి, మదన్‌లాల్, జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు నామ నాగేశ్వరరావు పక్షాన ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక కాంగ్రెస్‌కు రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, కాంగ్రెస్ శాసన సభ్యులతో పాటు సిపిఐ, సిపిఎం కార్యకర్తలు ప్రచారంలో నిమగ్నమయ్యారు. బిజెపి పక్షాన వినోద్‌రావు అన్ని తానై వ్యవహరిస్తున్నారు. ఎంతో కొంత నాయకుల్లో సమన్వయం లోపం కనిపిస్తుంది. బిజెపి గెలుపు అసాధ్యమే అని ఆ పార్టీకి కూడా తెలిసిన నేపథ్యంలో గౌరవ ప్రదమైన ఓట్ల కోసం బిజెపి ప్రయత్నిస్తుంది. కాకపోతే 30 ఏళ్ల ఎన్నికల చరిత్రలో ఏ బిజెపి ఎంపి అభ్యర్థి కూడా నిర్వహించని రీతిలో ప్రచారాన్ని నిర్వహిస్తుండడం గమనార్హం. మొత్తం 35 మంది అభ్యర్థులు ఉన్న ఖమ్మంలో ఈ ముగ్గురు మినహా ప్రచారంలో ఎవరు చురుకుగా లేరు. ప్రచారానికి ఒకరోజు ఉన్న నేపథ్యంలో ఓటర్లను ఆకట్టుకునేందుకు రకరకాల ప్రయత్నాల్లో అభ్యర్థులు ఉన్నారు.

## అప్పుల రాష్ట్రంగా మార్చిన కెసిఆర్

**ప్రజాపక్షం/కల్లూరు:** రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించి కెసిఆర్ అప్పులు పాలు చేశాడని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డి అన్నారు. గురువారం కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో ఎన్నికల రోడ్ షో కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక రంగాలలో కెసిఆర్ ప్రభుత్వం దివాలా తీపించిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని అన్నారు. నరేంద్ర మోడీ దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను రఘురామరెడ్డి అభ్యర్థించారు. అనంతరం ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ఐదు ఇప్పటికే అమలుపరచడం జరిగిందని మరో గ్యారంటీ రుణమాఫీ ఆగస్టు 15 కల్లా జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కే వెంకటేశ్వర్లు, పసుమర్తి మోహన్‌రావు, మాజీ సర్పంచ్ జమలయ్య, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్ రావు, సిపిఐ డివిజన్ కార్యదర్శి దండు ఆదినారాయణ, దామాల దయాకర్ రావు, సిపిఎం జిల్లా నాయకురాలు మాచర్ల భారతి, మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మువ్వా విజయబాబు తో పాటు నలజాల మంగపతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాజాత ద్వారా కాంగ్రెస్ సంక్షేమ పథకాలను కళాజాత ద్వారా వివరిస్తూ ప్రజలను ఆకట్టుకుంది. అదే విధంగా చిన్న కోరుకొండి బూదాటి నారపరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాగమయి సమక్షంలో బిజెపి జిల్లా నాయకులు ఈఊరు నాగేశ్వరరావు, వడ్లమూడి శ్రీనివాసరావు, బీఎస్పీ నాయకులు నామా విజయ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగా ఖాన్‌ఖాన్ పేట గ్రామంలో పలువురు పలు పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# కాంగ్రెస్‌వి మోసపూరిత వాగ్దానాలు

(మొదటిపేజీ తరువాయి)
శ్రీరామ రక్ష అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తొమ్మిదిన్నర ఏళ్ల పాటు కేసిఆర్ పాలన సాగించారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాల పట్ల ప్రజలు ఆకర్షితులయ్యారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు. ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయలేదన్నారు. మహిళలకు రూ. 2500, కళ్యాణలక్ష్మి నగదుతో పాటు తులం బంగారం, విద్యార్థినిలకు స్కూటీలు, రైతు భరోసా కింద రూ. 15వేలు, రెండు లక్షల రుణమాఫీ వంటి అనేక హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో గెలిచేందుకు ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేస్తామని మరల అబద్దాలు చెబుతుందన్నారు. కేసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. స్థానికులైన నామ నాగేశ్వరరావును గెలిపించుకోవడం ద్వారా తెలంగాణ గళాన్ని పార్లమెంటులో వినిపించవచ్చునని తెలిపారు. ప్రజా సమస్యలు తెలిసినా నామను మరోమారు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. రఘునాథపాలెంలో మట్టి గుట్టలు అమ్ముకున్నామని ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు మట్టి తవ్వకాలు ఆగాయా అని ప్రజలు ఒక్కసారి గమనించాలన్నారు. ఎంపి నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానికుడైన తనను గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాడతానని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేలా చూస్తామన్నారు. కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరునాయక్, వైస్ ఎంపిపి గుత్తా రవి, నాయకులు మద్దినేని వెంకటరమణ, భూక్యా లక్ష్మణ్ నాయక్, ఎంపిటిసి తేజావత్ రాణి, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్,



కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, దండా జ్యోతిరెడ్డి, రాము నాయక్, లాలు, బిక్షం, తేజావత్ రమేష్, సైదులు, చెన్నులింగం, అర్వపల్లి కృష్ణ, పగడాల నాగరాజు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం ఉదయం చింతగుర్తి, చిమ్మపుడి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు చేసే ప్రదేశం వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి నామ నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గుత్తారవి, నాయకులు మద్దినేని వెంకటరమణ, మాజీ సర్పంచ్ మెంటెం రామారావు, పిన్ని కోటేశ్వరరావు, దొంతు సత్యనారాయణ, తాతా వెంకటేశ్వర్లు, గొర్రె శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తండ్రితో సరదాగా వెళ్లి ..
# అనంత లోకాలకు...

(మొదటిపేజీ తరువాయి)
బయలుదేరగా మీతో నేను వస్తానంటూ పక్కనే ఉండే విద్యార్థుల స్నేహితుడు బయలుదేరాడు. తండ్రి చేపల వేటలో ఉండగా పిల్లలు మున్నేటిలో సరదాగా ఈత కొడుతున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వంతెన నిర్మాణం కోసం తీసిన గుంటను గమనించక ఆ వైపుకు వెళ్లి ముగ్గురు నీటిలో మునిగిపోయి మృతిచెందారు. వివరాల్లోకి వెళితే... ఆటో డ్రైవర్‌గా జీవించే ఆముదాల చిరంజీవి, లక్ష్మి దంపతులకు లోకేష్, హరీష్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏన్కూరు మండలం జన్నారం గ్రామానికి చెందిన చిరంజీవి ఖమ్మంకు వలస వచ్చి ఆటో డ్రైవర్‌గా జీవిస్తున్నాడు. ఖమ్మంలోని మమత ఆసుపత్రి సమీపంలో ఎన్నెస్పి కాలువ పై గుడిసె వేసుకుని జీవిస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం సమయంలో మున్నేటిలో చేపలు పడదామని తండ్రి బయలుదేరుతుండగా తండ్రితో పాటు ఆయన కుమారులు లోకేష్ (14), హరీష్ (12) బయలుదేరారు. వీరు బయలు దేరడంతో వీరి గుడిసె పక్కనే మరో గుడిసెలో నివసించే బానోత్ కళావతి కుమారుడు గణేష్ (14) కూడా బయలు దేరాడు. మున్నేటికి చేరుకున్న తర్వాత చిరంజీవి చేపల వేటలో ఉండగా విద్యార్థులు ముగ్గురు ఈత కొడుతున్నారు. సమీపంలోనే సూర్యాపేట, దేవరపల్లి హైవే గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా మున్నేటి పై వంతెన కోసం ఫిల్లర్లు నిర్మించేందుకు గోతులు తీశారు. లోతు ఉండదని తెలియని ముగ్గురు ఆ వైపుకు వెళ్లి నీటిలో ఊపిరి ఆడక మృతి చెందారు. చిరంజీవి కుమారులు లోకేష్ భద్రాచలంలో చదువుతూ ఎనిమిదవ తరగతి పూర్తి చేయగా హరీష్ ఆరవ తరగతి పూర్తి చేశాడు. బానోత్ గణేష్ తనికెళ్ల గురుకులంలో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. వీరి మృతి వార్త తెలిసిన వెంటనే మృతుల కుటుంబాల బంధువులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. రోదనల నడుమ మృతదేహాలను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఖమ్మం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**సిపిఐ నేతల పరామర్శ ...**



గుదిమళ్ల వద్ద యేటిలో పడి మృతి చెందిన పిల్లల కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ విజ్ఞప్తి చేసింది. గురువారం ఈతకు వెళ్లి మృతి చెందిన లోకేష్, హరీష్, గణేష్ మృతదేహాలను సిపిఐ నాయకులు బాగం హేమంత రావు, పోటు ప్రసాద్, ఎస్‌కె జానిమియా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి మృతుల కుటుంబాలను ఓదార్చారు. లోకేష్, హరీష్ ల తల్లిదండ్రులు ఆముదాల చిరంజీవి, లక్ష్మి ని సిపిఐ నేతలను చూసి బోరున విలపించారు. చిరంజీవి ఆటో డ్రైవర్‌గా ఏఐటియుసిలో చురుకైన కార్యకర్తగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ చిరంజీవి కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబమని అలాగే గణేష్ తల్లి బానోత్ కళావతి భర్త మృతి చెందిన కాయ కష్టం చేస్తూ కుమారున్ని చదివించుకుంటుందని అతనిపై ఆశలు పెంచుకుందని ఈ రెండు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకునేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలు, బంధువుల రోదనలతో ఆసుపత్రి మారుమ్రోగింది.

## కంచుకోటలో కాంగ్రెస్‌కు
# మరో విజయం అందిద్దాం

(మొదటిపేజీ తరువాయి)



మండలాల్లో కార్నర్ మీటింగ్‌లు, రోడ్డు షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించి కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి కానుకగా ఇవ్వాలన్నారు. మధిర నియోజక వర్గ అభివృద్ధి మొత్తం కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని వారు తెలిపారు. ముఖ్యంగా ఎర్రుపాలెం మండలం ఆది నుంచి కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలా నిలిచిందని మరోసారి సిపిఐ, సిపిఎం, వైసిపి, జనసేన, తెలుగుదేశం పార్టీల సహకారంతో అపూర్వ విజయాన్ని అందించాలన్నారు. రాజకీయాలతో పాటు అభివృద్ధి పై కూడా దృష్టి సారించాలని వారు కోరారు. ఆర్‌వోబి ఏర్పాటుకు అడుగులు ముందుకు వేశామని ఇందిరమ్మ డెయిరీ ఏర్పాటును చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిన చరిత్ర కేసిఆర్‌కు ఉందన్నారు. కేంద్రంలో మతతత్వ బిజెపిని గద్దె దించాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ఒక్కటే మార్గమన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించడం ద్వారా ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని పొంగులేటి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్, బిజెపి లు ఒకటేనని బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనని మరోమారు పొంగులేటి స్పష్టం చేశారు. హస్తం గుర్తుకు ఓటేసి రఘురాంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ర్యాలీలో వైసిపి, జనసేన జెండాలు రెపరెపలాడాయి. ఎర్రుపాలెం మండలం సరిహద్దున ఉండడంతో ఆంధ్రప్రదేశ్ నుంచి పలువురు వైసిపి, జనసేన కార్యకర్తలు తమ జెండాలను పట్టుకుని కాంగ్రెస్ సభకు హాజరు కావడం చర్చకు దారి తీసింది. ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి, జనసేనలు పరస్పరం తలపడుతుండగా ఎర్రుపాలెం కాంగ్రెస్ సభలో ఆ రెండు పార్టీల కార్యకర్తలు కలిసి పాల్గొనడం విశేషం.

# రైతు బిడ్డనైన తనను గెలిపించే బాధ్యత మీదే..



## -మధిరలో విస్తృతంగా ప్రచారం చేసిన నామ

**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణాను ఎంతో అభివృద్ధి చేసిన కేసిఆర్ రుణం తీర్చుకోవాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో రైతుబిడ్డనైన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి మద్దతుగా నిలవాలని బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా ఎంపి అభ్యర్ధి నామా నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మధిర మున్సిపాల్టీలో తెల్లవారుజామునుండే విస్తృతంగా పర్యటించి పట్టణ ప్రజలను, వివిధ సంఘాల నాయకులను, వ్యాపారులను, పట్టణ ప్రముఖలను, కార్మికులను కలిసి ఓట్లను అభ్యర్ధించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, నిశ్శబ్ధ విప్లవాన్ని ప్రజలు చేధించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రతి క్షణం ఈ జిల్లా ప్రజల బాగు కోసం పరితపించే రైతు బిడ్డను గెలిపించే బాధ్యతను ప్రతిఒక్కరూ తీసుకోవాలని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా మళ్లీ అన్నింటా పచ్చగా కళకళలాడాలంటే తాను గెలవాలన్నారు. నిజానికి అబద్దానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో విజయం తనదేనని అన్నారు. తాను గెలిస్తే కాంగ్రెస్ హామీల అమలుకు కొట్లాడతానని అన్నారు. రెండు సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. మళ్లీ గెలిపిస్తే ఖమ్మం జిల్లా ప్రజల గొంతుకనై పార్లమెంట్‌లో ఖమ్మం గడ్డ కోసం పోరాడతానని చెప్పారు. ఎవరికి ఓటు వేస్తే ప్రయోజనం ఉంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. తెలంగాణ, జిల్లా ప్రయోజనాలు నెరవేరాలంటే తాను పార్లమెంట్‌లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండబాల కోటేశ్వరరావు, జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కనుమూరి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మొండితోక జయాకర్, బిక్కి కృష్ణప్రసాద్, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రఘురాంరెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్ధి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గురువారం ఖమ్మం నగరంలోని 14, 15 డివిజన్లలోని కొత్తగూడెంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మతతత్వ బిజెపి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపికి ఈ ఎన్నికల్లో చరమ గీతం పాడాలన్నారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యులపై బిజెపి ప్రభుత్వం పెను భారం మోపిందన్నారు. కార్పొరేట్ శక్తులకు అండగా ఉంటూ పేద, సామాన్యుల హక్కులను కాలరాస్తుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ లు ఒకటేనన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేదని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రతాపపు రామనాథం, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, పోతురాజు వెంకటేశ్వర్లు, పొట్ట ప్రసాద్, జంగాల వలరాజు, లక్క వీరయ్య, పగడాల శ్రీనివాసరావు, గొడుగు రాము, కాంగ్రెస్ నాయకులు చేతుల నాగేశ్వరరావు, బొమ్మిశెట్టి సత్యనారాయణ, బి. పుల్లారావు, సిపిఎం నాయకులు యర్రబోయిన గోవింద్, శేషయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా జరిగేలా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల బృందాలు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధి కల్పనాధికారి కె. శ్రీరాం తెలిపారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో గురువారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ బృందాల అధికారులకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించాల్సిన విషయాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి నిర్వర్తించాల్సిన విధులు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో చేయాల్సిన ఏర్పాట్లపై వివరించారు. ఈ సందర్భంగా మాస్టర్ శిక్షకులు మాట్లాడుతూ గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేకుండా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ప్రక్రియ సాఫీగా జరిగేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణా నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, సహాయ జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు మధన్‌గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ప్రత్యేక కమిషనర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కమిషనర్ షఫీ ఉల్లా పరిశీలించారు. గురువారం కొణిజర్ల మండలం చిన్నగోపతి, పెద్దమునగాల గ్రామ పంచాయితీల నందు ఉపాధి హామీ పథకం కింద చెరువు పూడిక తీత పనులను పరిశీలించారు. అక్కడ కూలీలతో ప్రత్యేక కమిషనర్ షఫీ ఉల్లా మాట్లాడారు. అనంతరం మండల కేంద్రమైన ఎర్రుపాలెం గ్రామ పంచాయితీ నందు నర్సరీ పనులను ప్రత్యేక కమిషనర్ పరిశీలించారు. ఉపాధి హామీ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులతో మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎర్రుపాలెం, తిరుమలాయపాలెం మండలాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కొరకు ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ బిల్డింగ్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక కమిషనర్ మాట్లాడుతూ చెరువుల్లో పూడిక తీసిన మట్టిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉపాధి పని ప్రదేశాల వద్ద వేసవి దృష్ట్యా కూలీలకు వసతులు కల్పించాలని కోరారు. నీడ ఏర్పాటు చేయడంతో పాటు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో ఆర్. సన్యాసయ్య, అదనపు డిఆర్‌డివో బి. శిరీష, ఏపిడి సిహెచ్ శ్రీనివాసరావు, ఎంపిడివో, ఎంపివో, ఈజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఓటరు చైతన్యం కోసం బైక్ ర్యాలీ

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** స్వీప్ కార్యాచరణలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రభుత్వ అధికారులు సిబ్బందిచే బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రాముఖ్యతను తెలుపుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా అవగాహన, చైతన్యం కొరకు ఈ ర్యాలీ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు నూతన కలెక్టరేట్ వద్ద ప్రారంభమై శ్రీశ్రీ సర్కిల్, ఇల్లందు క్రాస్ రోడ్డు, జెడ్పి సెంటర్ మీదుగా పెవిలియన్ మైదానం వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయ శాఖాధిపతులతో పాటు సిబ్బంది ఈ బైక్ ర్యాలీలో పాల్గొనాలని,ర్యాలీలో హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు.

# డిఆర్‌డిఏ నూతన అడహాక్ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లా కలెక్టరేట్‌లో డిఆర్‌డిఏ, ఐకెపి, సెర్ప్, ఈజీఎస్, అవుట్ సోర్సింగ్ తదితర అన్ని రకాల క్యాడర్లతో నూతన అడహాక్ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సీనియర్ అసిస్టెంట్ డిఆర్‌డిఏ మామునూరి రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఐకెపి సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ జంగం లక్ష్మ ణ్‌రావు, కోశాధికారిగా ఏపివో అకౌంట్స్ డిఆర్‌డిఏ నోముల పద్మ, ఉపాధ్యక్షులుగా డిపిఎం ఐకెపి సెర్ప్ ఎస్. రేవతి, ఈజిఎస్ జే. విజేత, కె. కిరణ్‌రాయ్, సహయ కార్యదర్శులుగా నెల్లూరు అనుప్, ఎం. సతీష్, కె. శ్రీనివాస్, న్యాయ సలహాదారులుగా బానోత్ దర్గయ్య, లింగాల జ్యోతి ప్రసన్న, గౌరవ సలహాదారులుగా దొడ్డా శ్రీనివాస్, జివి రంగారావు, మహిళా ప్రతినిధులుగా వి. పద్మావతి, ఆర్. సుస్మిత, ఎండి ముజీబున్నిసా, బానోత్ స్రవంతి, ప్రచార కార్యదర్శులుగా ఎం. శ్రీనివాస్, వి. నవీన్‌కుమార్, జే. సరస్వతి, బి. గోపిలాల్, కార్యనిర్వహక సభ్యులుగా బి. పవన్, జే. వెంకటనారాయణ, టి. మాధవరావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. రాజేష్, జే. లక్ష్మ ణ్‌రావు లు మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (హెడ్ క్వార్టర్స్)లో ఉన్నటువంటి అన్ని విభాగాల ఐకెపి, సెర్ప్, ఈజిఎస్, అవుట్ సోర్సింగ్ తదితర విభాగాలలో 80 మంది ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. సంస్థ అభివృద్ధి లో భాగంగా విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేస్తామని తెలిపారు. ఏమైనా సమస్యలు ఎదురైతే టిజివో, టిఎన్‌జీవో జిల్లా కమిటీల సహకారంతో పరిష్కరించుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహయం రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గురువారం నగర పరిధిలోని శ్రీనగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు విక్రయిస్తున్నారని తెలిపారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గుర్తు హస్తం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ, డివిజన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, నాయకులు సౌజన్య, కట్టెకోల నాగలక్ష్మి , హరిక, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కొనకంచి సత్యనారాయణ, యలమద్ది నారాయణరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు..

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** కాంగ్రెస్ గెలుపు ను ఏ శక్తి అడ్డుకోలేదన యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని అన్నారు. మండల కేంద్రంలో పలువార్డులలో గురువారం కాంగ్రెస్ అభ్యర్ధి రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్, బీజేపీ లపై ప్రజలు నమ్మకం ను కోల్పోయారని అన్నారు. కాంగ్రెస్ ద్వారా నే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ మాయ మాటలు నమ్మవద్దని అన్నారు. రఘురాంరెడ్డి దాదాపు 3 లక్షల మెజార్టీతో గెలుపొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగిడికత్తుల సుదర్శన్, కడియాల నరేష్, సాయి నవీన్, కోడిరెక్కల వినోద్, ఆదిత్య, శివ, గణేష్, రోషన్, జెర్రిపోతుల బాబి తదితరులు పాల్గొన్నారు.

# రఘురాంరెడ్డిని గెలిపించాలని ప్రచారం



**ప్రజాపక్షం/కారేపల్లి:** వైరా నియోజకవర్గం కారేపల్లి మండలం విశ్వనాధపల్లి, కారేపల్లిలో వివిధ చెరువుల్లో పనిచేస్తున్న ఉపాధి పని ప్రదేశంలో ఇండియా కూటమి సిపిఎం, సిపిఐ బలపరిచిన ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రేస్ అభ్యర్థి రామసాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ విస్తృతం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, యువజన కాంగ్రేస్ మండల అధ్యక్షులు గుగులోతు హర్షనాయక్, యువజన కాంగ్రేస్ మండల నాయకులు గుగులోతు రాజేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల సందర్శన



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండలంలోని చిన్న గోపతి , పెద్దమునగాల గ్రామాల్లో జరుగు తున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామి పథకం చెరువుపూడిక పనులను స్పెషల్ కమీషనర్ షఫీఉల్లా గురువారం పరిశీలించారు. పనిప్రదేశాల్లో కల్పించిన సౌకర్యాలు నీడ , మంచినీరు , మెడికల్ కిట్ , ఓఆర్ఎస్ ప్యాకెట్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కూలీలతో మాట్లాడి వేతనం , వసతులు అడిగి తెలుసుకున్నారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 6 గంటలకే పని ప్రారంబించాలని తెలిపారు. చెరువులోతీస్తున్న పూడి కమట్టి సారవంతంమైంది కావున రైతులు ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ ఏ రోజారాణి పాల్గొన్నారు.

## పోలింగ్‌స్టేషన్ వద్దకు రవాణా సౌకర్యం



**ప్రజాపక్షం/కొణిజర్ల :** పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ స్టేషన్‌కు రాలేని వృద్దులు , దివ్యాంగులకోసం ఎలక్షన్ కమీషనర్ ఉచితంగా రవాణాసౌకర్యం కల్పించినట్లు కొణిజర్ల ఎంపిడీఓ ఏ రోజారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పలుగ్రామాల్లో గల 589 మంది దివ్యాంగులు 446 మంది వృద్దులు మొత్తం 1035 మందికి గాను ఆటోద్వారా ఉచితరవాణా సౌకర్యం ఎలక్షన్ కమీషన్ , జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కల్పించినట్లు తెలిపారు. వేసవి కాలం అధిక ఉష్ణోగ్రతవల్ల ఓటింగ్ సమయం సాయంత్రం 6 గంటలవరకు పొడిగించినట్లు తెలిపారు. ఓటర్లందరు ఓటింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్ధిని గెలిపించండి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** ఇండియా కూటమి అభ్యర్ధి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి వేముల కొండ రమేష్ అన్నారు. మండలంలోని దుద్దెపూడి , చిన్నమునగాల గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మండల కార్యదర్శి రమేష్ , గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బాణోత్ భరత్ మాట్లాడుతు బిజెపి 10 సంవత్సరాల పరినాలనలో నిరుద్యోగులు , రైతులు , కార్మికులను మోసంచేశారని విమర్శించారు. సిపిఐ , సిపిఎం బలపరిచిన ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ పాపగంటి సుదర్శన్ , సిపిఐ నాయకులు మాచర్ల నాగభూషణం , కొత్తపల్లి నాగయ్య, నాగారపు వెంకటయ్య, పురం రాంబాబు , పాపంగి సాయి తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి



**ప్రజాపక్షం/ బోనకల్ :** ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సతీమణి మాధురిరెడ్డి కోరారు. గురువారం బోనకల్, ముష్టికుంట్ల గ్రామాల్లో ఖమ్మం ఎంపి అభ్యర్ధి రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ విజయంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలైన ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేశామని, ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఎంపి అభ్యర్ధి రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, వైస్‌ఎంపిపి గుగులోతు రమేష్, సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, సైదానాయక్, బండి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ శ్రీను, అంతోటి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్‌ను గెలిపించండి



**ప్రజాపక్షం/కామేపల్లి:** ఇందిరమ్మ రాజ్యమును మళ్లీ తెచ్చుకోవాల్సిన అవసరం ఉందని, పోరిక బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించి, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయవలసిందిగా డిసిసిడి డైరెక్టర్, మాజీ జెడ్‌పిటిసి మేకలపల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. పోరిక బలరాం నాయక్ గెలుపు కొరకు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కొండారెడ్డి చెరువు, రాయగూడెం, చాకిరేవు కుంట , ఇతర ప్రాంతాల వద్ద ఉపాధి హామీ పథకం కింద పని చేయుచున్న ఉపాధి హామీ కూలీలను ఆయన వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరిని కలిసి హస్తం గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో తోటకూరి భద్రయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బానోత్ నరసింహనాయక్, ధరావత్ అనురాధ, పాటిబండ్ల ప్రసాద్, వేముల బుచ్చాలు, చల్ల నాగేశ్వరరావు, దొడ్ల నాగేశ్వరరావు, బత్తుల వీరబాబు, పల్లె ఉపేందర్, దేరంగుల తిరపయ్య, మేకల మల్లికార్జునరావు, తురక బిక్షం, రాయల నాగ శంకర్, రాయల వెంకన్న, లక్ష్మీ నర్స్, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బిడ్డనైన నన్ను గెలిపించండి

**ప్రజాపక్షం/ బోనకల్ :** రైతుబిడ్డగా, ఖమ్మం బిడ్డగా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఖమ్మం బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్ధి నామా నాగేశ్వరరావు కోరారు. మండల కేంద్రంలో గురువారం రాత్రి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు పార్లమెంట్ అభ్యర్ధిగా ఉండి రాష్ట్రానికి రావాల్సిన అన్ని నిధులను కేంద్రంలో పోరాటం చేసి తీసుకువచ్చానన్నారు. తాను ఎంపిగా ఎన్నికైన తర్వాత జిల్లాకు పదివేల కోట్ల జాతీయ రహదారులు తీసుకువచ్చానన్నారు. అమలు కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు ఎవరూ నమ్మటం లేదని, తెలంగాణ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే ప్రజల గొంతుకగా మారి ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర నాయకులు కొండబాల



కోటేశ్వరరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొండబాల కోటేశ్వరరావు, మల్లికార్జున్, బంధం శ్రీనివాసరావు, బాణోతు కొండ, బంధం నాగేశ్వరరావు, పోటు వెంకటేశ్వర్లు, కొమ్మినేని ఉపేందర్ చావా హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో తెలంగాణ గొంతుకైన నామను గెలిపించండి



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని పనిచేయాలని ఆయన తనయుడు నామా పృధ్వీతేజ సూచించారు. తెలంగాణ గొంతుకైన నామా మాత్రమే ఖమ్మం జిల్లా అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే సత్తా ఉందని పేర్కొన్నారు. శుక్రవారం అశ్వారావుపేటలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ నామాను గెలిపించి కేసిఆర్‌కు కానుకగా అందించాలని, అందుకు ప్రతికార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి నామా విజయంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. నామా గెలుపు కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు చెంపపెట్టు కావాలని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ మాత్రమే తెలంగాణ ప్రజల జీవితాలను మార్చగలిగే సత్తా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని జోస్యం చెప్పారు. ఈసమావేశంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, రావు జోగేశ్వరరావు, వగ్గెల పూజ, భూక్య ప్రసాదరావు, చిన్నంశెట్టి వెంకటనర్సింహా, యూఎస్ ప్రకాశ్, కాసాని చంద్రమోహన్, తాడేపల్లి రవి, మందపాటి మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, రఘురామ్, లీలా ప్రసాద్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అచ్చయ్య మృతి పార్టీకి తీరని లోటు

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి**



**ప్రజాపక్షం/ చింతకాని :** సిపిఐ సీనియర్ నాయకులు నీరుడు అచ్చయ్య మృతి పార్టీకి తీరని లోటని జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం చింతకాని మండల పరిధిలోని కొదుమూరు గ్రామంలో నీరుడు అచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న సిపిఐ మండల పార్టీ అచ్చయ్య నివాసానికి వెళ్లి మృతదేహంపై పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ అచ్చయ్య పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని, వార్డు సభ్యుడిగా గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాడని అన్నారు. అచ్చయ్య కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. అనంతరం కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జున్, జిల్లాకౌన్సిల్ సభ్యులు కూచిపూడి రవి, ఎంపిటిసి నారపోగు హేమ, నాగార్జున, మాజీ సర్పంచ్ నక్కనబోయిన సుజాత, కృష్ణ, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చల్లగుండ్ల వెంకటేశ్వర్లు, నారపోగు శ్రీను, నీరుడు గోవిందరావు, రాంబాబు, ఖాదర్‌బాబు తదితరులు ఉన్నారు.

## రఘురామిరెడ్డిని గెలిపించండి

**సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ శ్రేణులు**



**ప్రజాపక్షం/సుజాతనగర్:** ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్ధి రామ సహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఖమ్మం పార్లమెంట్ కోఆర్డినేటర్ నాగా సీతారాములు తెలిపారు. గురువారం సుజాతనగర్ మండల కేంద్రంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘురామిరెడ్డిని గెలిపించి దేశంలో ప్రధానమంత్రి పదవిని రాహుల్ గాంధీకి కానుక ఇద్దామని పిలుపునిచ్చారు. హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, మండల అధ్యక్షులు చింతలపూడి శేఖర్, సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్, సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, సహాయ కార్యదర్శి వేల్పుల భాస్కర్, తాళ్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ లింగం పిచ్చిరెడ్డి, కాంగ్రెస్ యువజన నాయకులు పురేటి నరేష్, అబిద్, సిపిఐ మండల నాయకులు వీర్ల దుర్గాప్రసాద్, చిట్లూరి కిషోర్, బొడ్డు కేశవరావు, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

## అబద్దాల కోరు ప్రభుత్వాన్ని గద్దెదింపుతాం



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ఎన్నికల ముందు ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు నిద్రపోవద్దని అశ్వారావుపేట మాజీ ఎంఎల్ఏ తాటి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్ధి నామా నాగేశ్వరరావు గెలిపించాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు కళ్యాణ లక్ష్మీ , రైతుబంధు, వృద్ధ్యాప్య పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలు అందజేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాటల గారటతో కాలం పెళ్లబుస్తుందన్నారు. కాంగ్రెస్ మాయ మాటలు పక్కనపెట్టి పార్లమెంట్ అభ్యర్ధి అయిన నామా నాగేశ్వరరావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిటిసి కొణకండ్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి నరుకుళ్ళ సత్యనారాయణ, నాయకులు గాది లింగయ్య, అంచె కృష్ణ, సుంకర రామారావు, మోహన్‌రావు, రమేష్, కాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రఘురాంరెడ్డి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేపట్టాలి

**-బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకి జిల్లాలో స్థానం లేదు**
**-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** కమ్యూనిస్టు పార్టీల మద్దతుతో ఖమ్మం పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయం కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడారు. మతతత్వ, కార్పొరేట్ విధానాలతో బిజెపి, అహంకార దోపిడి విధానాలతో బిఆర్ఎస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని, ఖమ్మం జిల్లాలో ఆ పార్టీలను ప్రజలు ఆదరించే పరిస్థితిలో లేరన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కడం ఖాయమని, పార్లమెంటులో జిల్లా ప్రజల వాహిని వినిపించేందుకు రఘురాంరెడ్డిని గెలిపించాలని, అందుకోసం ప్రజాక్షేత్రంలో బిజెపి, బిఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, ముత్యాల విశ్వనాథం, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి పూర్ణ చందర్‌రావు, అడుసుమల్లి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నిరంకుశ పాలన వ్యతిరేకిద్దాం



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** గురువారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నందు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ బిజెపి మొండి వైఖరికి వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల, గ్రామస్థాయిలో కిసాన్ మోర్చా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశం పెను ప్రమాదంలో ఉందని చెప్పారు. రాముని పేరుతో బిజెపి రాజ్యమేలుతుందన్నారు. యావత్తు భారతదేశం మొత్తం 500 రైతు సంఘాలతో గడిచిన సంవత్సర కాలంలో హస్తినను ముట్టడించామని చెప్పారు. అబద్ధపు మోసపూరిత వాగ్దానాలతో బిజెపి గడిచిన పది సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపిందన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు అందించలేదన్నారు. ఏ కుటుంబాన్ని కూడా ఒక్క బిజెపి నేత పరామర్శించిన సంఘటనలు లేవన్నారు. జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో ఉమ్మడి కమ్యూనిస్టులు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్ధిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, గౌని నరసయ్య, ఏపూరి బ్రహ్మం, కందగట్ల సురేందర్, నరేందర్‌కుమార్, అన్నవరపు సత్యనారాయణ, నాగేశ్వరరావు, ముద్దా బిక్షం, జాటోతు కృష్ణ, వేపాకు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించండి

**కారేపల్లిలో రోడ్‌షోలో తాండ్ర**



**ప్రజాపక్షం/కారేపల్లి:** ఖమ్మం జిల్లా అభివృద్ధి పట్టించుకున్న ప్రజాప్రతినిధులు లేకుండా పోయారని బిజెపి ఖమ్మం పార్లమెంటు అభ్యర్ధి తాండ్ర వినోద్‌కుమార్ అన్నారు. గురువారం కారేపల్లిలో బిజెపి ప్రచార్ని నిర్వహించింది. అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్ధి తాండ్ర వినోద్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పరిశ్రమలు, యూనివర్శిటీలు, ఆసుపత్రులు, ఉన్నత విద్యాసంస్థలను రప్పించడంలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని ఆరోపించారు. ఉన్నత విద్యకు, వైద్యం కోసం పట్టణాలకు వెళ్లాల్సిన దుస్తితిని కల్పించారన్నారు. ప్రధాని నరేంద్రమోడీ అభివృద్ధికి మోడల్ అని కొనియాడారు. కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొని ప్రజలను కాపాడిన ధీరుడు మోడీ అని కొనియాడారు. ప్రతిక్కొరికి గూడు, ఇంటింటికి నీరందిస్తున్న ఘనత ప్రధాని మోడీ దన్నారు. అభివృద్ధి కోసం బిజెపికి ఓటు వేయాలని కోరారు.

**బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరికలు...**

బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు సభ్యులు, కార్యకర్తలు బిజెపి అభ్యర్ధి తాండ్ర వినోద్‌కుమార్ సమక్షంలో బిజెపిలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అజ్మీర వీరన్న ఆధ్వర్యంలో ఇటీవల పార్టీలో చేరిన ప్రజాప్రతినిధులు బిజెపి రోడ్‌షోకు జనాలకు సమీకరించారు. రోడ్‌షోకు టిడిపి, ఎంఆర్‌పిఎస్ శ్రేణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్‌రాథోడ్, కృష్ణరాథోడ్, అజ్మీర వీరన్న, కల్తి రాంప్రసాద్, తురక నారాయణ, దనసరి శ్రీనివాస్, భూక్యా సుజాత, మాజీ సర్పంచ్‌లు భూక్యా రంగారావు, ఈసం అరుణ, అజ్మీర అరుణ, దారావత్ రాజు, టిడిపి మండల అధ్యక్షులు పోలూరి రామారావు, బోడ మంగీలాల్ పాల్గొన్నారు.

## రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**-ఎంఎల్ఏ జారే ఆదినారాయణ**



**ప్రజాపక్షం/ములకలపల్లి:** సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్ధి రామ సహాయం రాఘురామ్‌రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ అన్నారు. గురువారం మండలంలోని పాత గంగారం, ముత్యాలంపాడు, జగన్నాధపురం పంచాయితీ, చింతపేట, రేగులకుంట, ములకలపల్లి హెడ్ క్వార్టర్‌లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పని చేస్తున్న ప్రదేశాలను ఆయన సందర్శించి, కూలీలతో కలిసి ఉల్లాసంగా పని చేస్తూ ఈనెల 13వ తేదీన జరగబోయే ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే ఉపాధి హామీ రోజు వారి దినసరి కూలీ రూ 400 ఇస్తుందని తెలిపారు. వేసవికాలం వలన ఎండలు అధికంగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనులు వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకుంటూ మీ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మిత్రపక్ష పార్టీల నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుగుణమ్మకు నివాళులర్పించిన కూనంనేని



**ప్రజాపక్షం/సుజాతనగర్:** సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం గ్రామానికి చెందిన కుమారి సుగుణమ్మ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా సిపిఐ మండల నాయకులతో వచ్చి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. సుగుణమ్మ కుమారులు అప్పారావు, కృష్ణ, నర్సింహులకు ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ ,తాళ్ల వెంకటేశ్వర్లు, మండల నాయకులు భాగం కృష్ణ, మండే నాగేశ్వరరావు, దండు నాగేశ్వరరావు, బాలు లక్ష్మి , నారాయణ, వీర్ల దుర్గాప్రసాద్, బొడ్డు కేశవరావు, దండు సురేష్, మండే వీర రావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/ మధిర :** బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యమని బిజెపి రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మధిరలో బిజెపి, టిడిపి, జనసేన, ఎంఆర్‌పిఎస్ కూటమి ఆధ్వర్యంలో భారీ రోడ్ షోను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానుద్దేశించి వారు మాట్లాడుతూ బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్ధి తాండ్ర వినోద్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు పెరుమాళ్ళపల్లి విజయ్, చిలువేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, పాపట్ల రమేష్, స్వర్ణకర్ తదితరులు పాల్గొన్నారు.

## నామా గెలుపుకు బిఆర్ఎస్ ప్రచారం



**ప్రజాపక్షం/కారేపల్లి:** ఖమ్మం పార్లమెంటు అభ్యర్ధి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం బిఆర్ఎస్ శ్రేణులు కారేపల్లి మండలంలో ముమ్మరంగా ప్రచారం చేశారు. గురువారం విశ్వనాధపల్లి, దుబ్బతండా, మేకలతండా గ్రామాల్లో ప్రచారం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎంపి నామా చేసిన అభిబుద్ధి, అమలు చేయని కాంగ్రెస్ గ్యారంటీలపై కరపత్రాలు పంచుతూ ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, జెడ్పిటిసి వాంకుడోతు జగన్‌నాయక్ మాట్లాడుతూ నామా గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. జిల్లా సమస్యలపై పట్టున్న నేత నామా అని ఆయన గెలుపు జిల్లా అభివృద్ధికి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి ఉన్నం వీరేందర్, నాయకులు అంగోతు మత్రు, భూక్యా కోటేశ్వరరావు, గుగులోతు కుమార్, అంగోతు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బిజెపికే మద్దతు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ భారతీయ జనతా పార్టీకి మద్దతిస్తుందని జిల్లా అధ్యక్షుడు వాసిరెడ్డి రామానాథం తెలిపినట్లు మండల నాయకులు గురువారం వెల్లడించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఈ నిర్ణయం తీసుకుందని వారన్నారు. టిడిపి నాయకులు పోట్రు వెంకట రామారావు, వినుకొండ రమేషు, తిమ్మిడీ రాంబాబు, మల్లూరు మోహన్, రాచర్ల చంద్రశేఖర్, కొంగల చెన్న కేశవ, ఉండవల్లి శ్రీకాంత్ లు వెల్లడించారు. టిడిపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా నాయకులు నాయుడు రాఘవరావు, అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ల వీరాంరాజు, సత్తుపల్లి మండలం అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, ఆచంటీ నాగ స్వామి తదితరులు మర్యాద పూర్వకంగా కలుసుకొని ప్రచార ప్రణాళిక పై సమాలోచనలు చేశారు.

## కెసిఆర్ పాలనలోనే అభివృద్ధి



**ప్రజాపక్షం/గుండాల :** మండలాలు ,గ్రామాల అభివృద్ధి జరిగింది అంటే అది కెసిఆర్ పాలనలోనే అని మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. గురువారం మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి మండలకేంద్రంలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. అభ్యర్ధి కవిత మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఎన్నికల్లో తనకు అత్యదిక మెజారిటి వచ్చేవిదంగా కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టి విఫలం అయిందని విమర్శించారు. సమావేశంలో మాజిమంత్రి సత్యవతిరాథోడ్ ,పార్టి ముఖ్యనాయకులు కోలేటి భవాని శంకర్ , వొట్టం రాంబాబు, తెల్లం భాస్కర్, గడ్డం వీరన్న, డా. రాము, సుదాకర్, శ్రీనివాస్, ప్రభాకర్, లక్ష్మి నారాయణ, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో పలువురి చేరిక



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గన్నవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు పాల్గొని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గన్నవరం ఎంపిటిసి యరమల సౌజన్య, యరమల రవీందర్‌రెడ్డి, శీలం కృష్ణారెడ్డి, శీలం వెంకటరామిరెడ్డి, కోరె కృష్ణ, కోరె సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కోరె వెంకటేశ్వర్లు, షేక్ మీరా, బలవంతం కృష్ణ, శీలం వెంకటకోటిరెడ్డి తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో సోనియాగాంధి, రాహుల్‌గాంధి నాయకత్వంలో ఇండియా కూటమి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. మతతత్వ బిజెపిని ఓడించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షులు సీతా రాములు, నాయకులు దాసరి దానియేలు, దొడ్డా పుల్లయ్య, పమ్మి అశోక్, పాదిలి హరినాథ్, బోళ్ళ గంగారావు, గుగులోతు రాము, మట్టూరి కృష్ణారావు, శీలం వెంకటరామిరెడ్డి, దర్జీ చెన్నారావు, కట్ల సంతోష్, కట్ల నాగరాజు, పల్లపు కొండలు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని గద్దె దించాలి : పోతినేని



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** దేశ ప్రజలను కుల, మత, ప్రాంత ప్రాతిపాదికన విభజిస్తున్న మతోన్మాద బిజెపిని గద్దె దించాలని సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. సిపిఐ, సిపిఎం పార్టీలు బలపరిచిన ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో గురువారం జనరల్‌బాడీ సమావేశంను రంజాన్‌పాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పది సంవత్సరాల మోడీ పాలనలో బిజెపి అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నట్లు తెలిపారు. అబద్దాలతో, మోసాలతో రెండు పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచారన్నారు. కానీ ఈ సారి ఎన్నికల్లో బిజెపికి తగురీతిలో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ...కేంద్రంలో బిజెపిని గద్దె దించాలంటే కాంగ్రెస్ వల్లనే సాధ్యమవుతుంది కాబట్టి అనివార్య పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. మోడీ మరోసారి గెలిస్తే ఎన్నికలు ఉండవని, రాజ్యాంగాన్ని , చట్టాలను మారుస్తాడని తెలిపారు. మోడీ 10ఏండ్ల పాలనలో దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలు, మహిళలపై జరిగిన దాడులను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ గెలిస్తే బిజెపికి మద్దతిస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓట వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు సిద్దినేని కోటయ్య, పాలేరునియోజకవర్గఇన్చార్జ్ బుగ్గవీటి సరళ, సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు ఊరడి సుదర్శన్‌రెడ్డి, షేక్ బషీరుద్దీన్, నాయకులు బోడపట్ల సుదర్శన్, పెండ్యాల సుమతి, మడిపల్లి వెంకన్న, జక్కంపూడి కృష్ణ, పగిడపల్లి ఉపేందర్, వెన్ను రమేష్, హర్యానాయక్, వెంకట్రావ్, రాజశేఖర్, నగేష్, రాము, సీతమ్మ, రాజేశ్వరి, సైదమ్మ, నూర్జహాన్, సరస్వతి, సావిత్రి, సరిత, ఉష తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని అగ్రస్థానంలో నిలిపింది కేసీఆర్ : శ్రీలత



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** వ్యవసాయ రంగాన్ని అగ్రస్థానంలో నిలిపింది మాజీ సీఎం కేసీఆర్ అని, తెలంగాణ రాష్ట్రానికి బిఆర్ఎస్ రక్షణ కవచమని జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత అన్నారు. గురువారం మండలంలోని నాగినేనిప్రోలురెడ్డిపాలెం గ్రామ పంచాయితీలో రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్, పినపాక మాజీ శాసన సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతా రావు ఆదేశాల మేరకు ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా మాలోత్ కవితని గెలిపించాలని కోరుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలను కలిసి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కవితని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వసంత, బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వలదాసు సాలయ్య, సొసైటీ డైరెక్టర్ కుందురు పెద్ది రెడ్డి, బూత్ ఇన్‌చార్జ్ ఇమడ బత్తిన రామ కృష్ణ, నాగినేనిప్రోలురెడ్డిపాలెం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం గ్రామ శాఖ అధ్యక్షులు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గాదే ప్రభాకర్‌రెడ్డి, యారం వెంకట్‌రెడ్డి, యక్కంటి నరేష్‌రెడ్డి, లోకిరెడ్డి సంతోష్‌రెడ్డి, చెక్క నరసింహారావు, నరేష్, రాజేశ్వరరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉంటా ఆదరించండి : కవిత



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆదరించండి ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో గత పది సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు అందించామని, ప్రతి కార్యకర్త ప్రజలలోకి మనం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి వివరించాలని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతుబంధు సమయానికి పడేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో నేటికి వారికి పూర్తి స్థాయిలో రైతుబంధు అందలేదని, నేడు కరెంట్ కూడా సక్రమంగా ఉండటం లేదని ఇవన్నీ ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యమని పార్లమెంట్ ఎన్నికలలో నన్ను గెలిపిస్తే తెలంగాణ తరపున ప్రశ్నిస్తానని తెలిపారు. గత ప్రభుత్వ పరిపాలన దగ్గరకు తీసుకొచ్చి కొత్త జిల్లాలు కొత్త మండలాలను ఏర్పాటు చేసిందని ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం జిల్లాలను తీసివేస్తామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. నాడు కేసీఆర్ ప్రజలకు పరిపాలన దగ్గరకు చేరాలని కొత్త జిల్లాలు కొత్త మండలాలు ఏర్పాటు చేశారని వారు ఈసందర్భంగా గుర్తు చేశారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో బ్యాలెట్ నెంబర్ రెండవ నెంబర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కోలేటి భవాని శంకర్, వట్టం రాంబాబు, జెడ్‌పిటిసి కొమరం హనుమంతరావు, ఎంపిపి కొండ్రు మంజుభార్గవి, సొసైటీ ఛైర్మన్ గొగ్గల రామయ్య, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌కే బాబా, మండల ఉపాధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, మండల నాయకులు కొమరం సతీష్, మాజీ సర్పంచులు వజ్జ నరసింహారావు, కొమరం నరసింహారావు, గొగ్గల ప్రేమికల కార్యకర్తలు పాల్గొన్నారు.

# రఘురాంరెడ్డిని మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/తల్లాడ :** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పేర్కొన్నారు.గురువారం తల్లాడ మండలం గొల్లగూడెం రోడ్డులోని నాగన్న మిల్‌లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ తల్లాడ గ్రామ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్ కోసం ప్రతిఒక్కరూ కష్టపడి ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకోవాలని అన్నారు. ఖమ్మం ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘురాంరెడ్డిని హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, కటికి కిరణ్, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, నాగన్న, కృష్ణారెడ్డి, దుండేటి వీరారెడ్డి, నాగిరెడ్డి, బొడ్డు రామ్‌లక్ష్మణ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరికి ఉండాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** జీసెస్ ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరికి ఉండాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో పునీత చిన్న తెరెజమ్మ దేవాలయం(చర్చి) నూతన ప్రారంభోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, ప్రభు ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఫాదర్ల నుండి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి దిరిశాల ప్రమీల, పిఎసిఎస్ అధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అయిలూరి లక్ష్మి , మాజీ వైస్ ప్రెసిడెంట్ వెంకటయ్య, నాయకులు దాసురావు, శివారెడ్డి, ఎక్కిరాల శ్రీను పాల్గొన్నారు.

# రఘురాంరెడ్డిని మెజారిటీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలో 5,6 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ నెల13వ తారీఖున జరిగే లోక్‌సభ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర యువజన క ఆంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కట్ల సంతోష్ అన్నారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రాహుల్‌గాంధిని ప్రధానమంత్రి చేయడం ద్వారా పేద మద్యతరగతి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని తద్వారా వారి జీవన స్తాయి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రంగారావు, పూర్ణ, బొగ్గారపు రామారావు, ఆవుల రవి, ఒక్కరేని లింగయ్య, కోలా వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్

**ప్రజాపక్షం/బూర్గంపాడు :** సారపాకలోని పోలింగ్ స్టేషన్ 209లో ఇంటింటి ప్రచారం బూర్గంపాడు మండల కాంగ్రెస్ సైన్యం నిర్వహించారు. ఈనెల 13వ తేదీన జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ అస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వాడవాడలా తిరుగుతూ ఓటర్లను కలిసి కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం వస్తే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే చేయబోయే సంక్షేమ పథకాలు ఓటర్లకు వివరిస్తూ ఐదు గ్యారంటీలను ఓటర్లకు వివరిస్తూ విస్తృతంగా ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి వెంకట్రామిరెడ్డి, పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, గుంటక శేషిరెడ్డి, బండారు ముత్యాలరావు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** కేంద్రంలో బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని బిజెపి జిల్లా నాయకులు సిరినోముల వజ్రేశ్వరరావు, మండల అధ్యక్షులు శ్రీనివాస చారి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. దేశంలో నరేంద్రమోడీ ఎన్నో సంక్షేమ పథకాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని వారు తెలిపారు. బిజెపి ప్రభుత్వంలోనే రైతులకు పండిన పంటలకు గిట్టుబాటు ధర రైతులకు సంవత్సరానికి రూ 6వేలు ఇస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు పూణే వెంకటేష్, రాంబాబు, లక్ష్మయ్య, సర్వేశ్, రాంబాబు, వెంకటేశ్వర్లు, వసంతరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల వాహనం తనిఖీ

**ప్రజాపక్షం/భద్రాచలం :** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వాహనాన్ని బుధవారం తనిఖీ చేశారు. భద్రాచలం పర్యటిస్తున్న తుమ్మల వీరభద్ర ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. అంత కంటే ముందు కేకే ఫంక్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద తుమ్మల వాహాన్ని ఆపిన అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనల్లో భాగంగా ప్రతీ వాహనాన్ని తనిఖీ చేస్తున్నామని, అందులో భాగంగా మంత్రి వాహనాన్ని కూడా తనిఖీ చేసినట్లు చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు తెలిపారు.

# మతతత్వ రాజకీయాలు దేశానికి పెను ప్రమాదం

## - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/భద్రాచలం :** మతతత్వ పార్టీలు, ఆ తరహా రాజకీయాలు దేశానికి పెను ప్రమాదమని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. స్థానిక వీరభద్ర ఫంక్షన్ హాల్లో మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సిపిఎం భద్రాచలం, పినపాక నియోజకవర్గాల ఎన్నికల సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా విచ్చేసిన మంత్రి తుమ్మల మాట్లాడుతూ సర్వమత సమ్మేళమైన భారతదేశంలో మతం చిచ్చు మంచిది కాదన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే హిందువులు పుస్తెలు ముస్లీంలకు పంచుతారని మోడి ఎన్నికల ప్రచారంలో అబద్దాలు చేబుతున్నారని మండిపడ్డారు. గిరిజన, హరిజనులను కాంగ్రెస్ వేదిస్తోందని మోడి అనడం సిగ్గు చేటుగా ఉందని, నిమ్మ జాతుల వారిని మోడి అవమానిస్తున్నారని తుమ్మల చెప్పారు. పదేళ్లపాటు దేశం ఎటుపోతుందో అర్థం కాని పరిస్థితి దాపురించిందన్నారు. ఆటు వైపు మోడి పని అయిపోవడంతో ప్రచారం కోసం ఇటువైపుకు వస్తున్నారని యద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులతో కలిసి పనిచేయడం శుభ పరిణామం అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామని, దీనిపై స్వయంగా ముఖ్యమంత్రితో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌కు అత్యధిక మెజార్టీ తీసుకురావాలని చెప్పారు. అనంతరం భద్రాచలం ఎంఎల్ఏ డా. తెల్లం వెంకట్రావు, పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ ఇండియా కూటమి గెలుపు దేశానికి శ్రీరామ రక్ష అన్నారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ గెలిస్తే ప్రత్యర్థులకు చుక్కలే, ప్రతీ ఒక్కరూ సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బలరాం నాయక్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పోతినేని సుదర్శన్, వెంకట్, సత్యనారాయణతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నాన్నను గెలిపించండి : నామ తనయుడు

**ప్రజాపక్షం/దమ్మపేట:** ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఆయన తనయుడు నామా పృథ్వి తేజ్ గురువారం దమ్మపేట మండలంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలంలోని మల్కారం, దిబ్బగూడెం, రాచురిపల్లి, తాళ్ళమడ గ్రామాలలలో ఉపాధి హామీ పథకం పని చేసే వారి వద్దకు వెళ్ళి కాంగ్రెస్ మోసం చేసిన విధానాన్ని వివరించారు. ఈ సారి మోసపోకుండా 1వ నెంబర్ లో గల నామ నాగేశ్వరరావు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేసీఆర్ ఇచ్చిన 2 వేల పెన్షన్, లక్ష కళ్యాణ లక్ష్మి మాత్రమే వస్తున్నాయని, కాంగ్రెస్ వారు ఇస్తాను అన్న ఏ సంక్షేమ పథకం అందటం లేదని, మీకు అండగా ఉంటామని, ఎన్నికల ముందు వచ్చి చెప్తే నమ్మి ఓటు వేసి గెలిపిస్తే, నేడు కనీసం వెళ్లినా పలకరించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రావు జోగేశ్వర రావు, గారపాటి సూర్యనారాయణ, ములకలపల్లి జెడ్పీటీసీ సున్నం



నాగమణి, వగ్గెల పూజ, అంకత ఉమ మహేశ్వరరావు, మాజి సర్పంచ్‌లు రుప్ సింగ్, రాజు, కునుసోత్ చిట్టి బాబు, రావూరి వీరయ్య, దన్ రాజ్, బాచి శ్రీను, యార్లగడ్డ శ్రీను, సోయం గోవిందు, తిరువీధుల ఆనంద్, పోలయ్య, ప్రసాద్, బాబు రావు, నరసింహ రావు,హేమంత్, మోహన్, విర స్వామి, ప్రసాద్, సాయి, మనోజ్, ఏసు, జంపు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక కవితను గెలిపించుకుందాం



**ప్రజాపక్షం/మణుగూరు:** సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను నుంచి ఉపశమనం పొందాలంటే ప్రశ్నించే గొంతుక మాలోత్ కవిత గెలవాలని ఏరియా టి బి జి కె యస్ ఇన్ చార్జి నాయకులు నాగెల్లి అన్నారు. ప్రకృతికి విరుద్ధంగా భూగర్భ గని లోకి వెళ్లి ప్రాణాలను ఫణం పెట్టి బొగ్గు తీస్తున్న కార్మికులకు సైనికుల మాదిరిగానే ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా కెసీఆర్ తీర్మానం చేసి కేంద్రానికి పంపించి సింగరేణి కార్మికులకు అండగా నిలిచారని రానున్న రోజుల్లో కార్మికులకు ఆదాయపు పన్ను నుంచి ఉపశమనం పొందాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో మాలోత్ కవిత గెలవాలని కోరుతూ ఏరియా టి బి జి కె యస్ ఇన్ చార్జి నాగెల్లి నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు కార్మిక వాడల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంగారి పవన్ కుమార్, ముని గెల నాగేశ్వర రావు, పద్దం శ్రీనివాస్, యర్రపు వినయ్ కుమార్, గుగులోతు రమేష్, సమర్పన్, రేవంత్, వి. రవి, శ్రీహరి, రాజేష్, ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి 500 కుటుంబాలు చేరిక



**ప్రజాపక్షం/భద్రాచలం :** బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో, డిసిసి అధ్యక్షులు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య సమక్ష్యంలో సుమారు 500 కుటుంబాల వారు చేరారు. ఈ సందర్భంగా కేసే ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రజాపాలనను చూసి అనేక మంది కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. సుపరిపాలనకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అని, దేశంలో సంక్షేమ పాలన సాగాలంటే కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారం చేపట్టాలని అన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్‌కు అత్యధిక మెజార్టీ అందించేందుకు ప్రతీ ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఈ ప్రాంత సమస్యల ప్రభుత్వం చర్చించి పరిష్కరించుకుందామని, అది నా బాధ్యత అని తుమ్మల అన్నారు. పార్టీలో చేరిన ముఖ్యుల్లో కొండిశెట్టి కృష్ణమూర్తి, రత్నం రజనీకాంత్, అరికెల్ల తిరుపతి, తాళ్ల రవికుమార్, కూ రపాటి ప్రసాద్, కొప్పుల శ్రీను, కాపుల శ్రీను, బండారు కృష్ణ, శాంతి, జాస్తి గంగాభారతి, లక్ష్మీకాంతం, మైథిలి, శారద తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రసూల్, తోటకూర రవిశంకర్, చింతిర్యాల రవికుమార్, యశోద రాంబాబు, బుడగం శ్రీనివాస్, అడబాల వెంకటేశ్వర్లు, రాజేష్, నరేష్, సుధాకర్, చిట్టిబాబు, వెంకటేష్, సుధీర్ తదితరులున్నారు.

**తుమ్మలకు సన్మానం...**

పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన తుమ్మల ముందుగా టిపిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య నివాస క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా ఆహ్వానించి షాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

# బిఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పిన రాజుపేట ఎంపీటీసీ



**ప్రజాపక్షం/కూసుమంచి :** పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి కూసుమంచి మండలంలో బిగ్ షాక్ తగిలింది. ఆయన రైట్ హ్యాండ్ గా ఉన్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు, రాజుపేట నివాసి, రాజుపేట ఎంపీటీసీ మోదుగు వీరభద్రం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఇటీవలే మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్య అనుచరులైనా ఎంపీపీ బానోతు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మారెడ్డి, ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఈ రోజు ఎంపీటీసీతో పాటు ఉప సర్పంచ్ కూడా పార్టీలో చేరడంతో కూసుమంచి మండలంలో బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. కూసుమంచి మండలంలోని పెరిక సింగారం రాజుపేట రాజుపేట బజార్ ఎంపీటీసీ సభ్యులు రాజుపేట గ్రామ ఉపసర్పంచ్ ఉప్పల వీరభద్రం కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, సిడిసి మాజీ చైర్మన్ జూకూరు గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, బజ్జూరు వెంకటరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు అభివృద్ధిని మరిచారు.. మేము ఓట్లని బహిష్కరిస్తున్నాం...



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** భారతదేశంలో ప్రజాస్వామ్యం ఏర్పడి 75 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ మా గ్రామాన్ని పట్టించుకున్న నాధుడే లేడని ఎన్ని ప్రభుత్వాలు మారిన మా గ్రామానికి ఈరోజుకు కూడా సరైన రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అనారోగ్యాల బారినపడి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, బాలింతలు సగం మంది మధ్యలోనే ప్రసవించాలరని మా గ్రామానికి రహదారి సౌకర్యం అన్ని మౌలిక వసతులు కల్పించే వరకు మా గ్రామ ప్రజలు రానున్న పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని అందరం కలిసి తీర్మానం చేసుకుందామని గ్రామ ప్రజలు తెలిపారు. మా గ్రామ ప్రధాన సమస్యలు ఆళ్లపల్లి నుంచి పెద్ద వెంకటాపురం వరకు, పెద్ద వెంకటాపురం నుంచి సింగారం వరకు సింగారం నుండి బుసరాయ వరకు పెద్ద వెంకటాపురం నుంచి తుమ్మలగూడెం వరకు రహదారి సౌకర్యం, త్రీఫేస్ కరెంటు, త్రాగునీరు సమస్య, సిసి రోడ్లు, అంగన్వాడీ సమస్య, సెల్ టవర్ నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం, పోడు భూములలో ఫారెస్ట్ అధికారులు సమస్య ఈ సమస్యలన్నీ పరిష్కరించే వరకు మా గ్రామ పంచాయితీ ప్రజల ఓట్లను బహిష్కరిస్తున్నామని ఏకగ్రీవంగా తీర్మానించుకుమని పత్రికా విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారావు, గ్రామస్తులు తాటి నిలమయ్య, కళ్యాణ్, నాగేశ్వరరావు, మల్లయ్య, ఎల్లయ్య, వసంతరావు, సత్యం, లక్ష్మి, విజయకుమారి, కళావతి, మంగ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో భారీ వర్షం

## - లోతట్టు కాలనీల్లోనికి చేరిన వర్షపు నీరు



**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలంతో పాటు బూర్గంపాడు మండలంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. మధ్యాహ్నం వరకు ఎండతీవ్రత అధికంగా ఉన్నప్పటికీ సాయంత్రం వర్షం కురియడంతో వాతావరణం ఒక్క సారిగా చల్లబడింది.దీంతో ప్రజలు ఉపశమనం పొందారు. ఇదిలా ఉండగా లోతట్టు ప్రాంతాల్లోకి వర్షం నీరు చేరింది. వర్షం కారణంగా కాలనీల్లో వరద నీరు పొంగిపొర్లింది. కాలువల్లో నుండి నీరు రోడ్లపైకి చేరి ప్రవహించింది.

# కాంగ్రెస్‌కు మద్దతిచ్చిన మండల టిడిపి

**ప్రజాపక్షం/దమ్మపేట:** తెలుగుదేశం పార్టీ పూర్తి స్థాయిలో కాంగ్రెస్ పార్టీకే మద్దతుగా నిలిచింది. కానీ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల విషయంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఎటువంటి సమాచారం తెలపకపోవడంతో తెలంగాణలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో ఖమ్మం జిల్లా నుంచి సిపిఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురామిరెడ్డికు దమ్మపేట మండల తెలుగుదేశం మండల నాయకులు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపారు. బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ జిల్లా ఇంఛార్జి తదితర నాయకులు బిజెపి పార్టీకి మద్దతిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గడ్డిపాటి సత్యం, పారుపల్లి భద్రం, ఎలమర్తి కిషోర్, పెనికలపాటి కృష్ణయ్య, హరినాయుడు, గడ్డిపాటి బాబు, అల్లాడి అప్పారావు, తుమాటి మల్లేశ్వరరావు, కాట్రగడ్డ ప్రసాద్, కాట్రగడ్డ నిరంజన్ రావు పాల్గొన్నారు.

# ధైర్యశాలి సంగబత్తుల వెంకటరెడ్డి





సంస్మరణ సభలో సిపిఐ నేతలు

ప్రజాపక్షం/కూసుమంచి : ఎన్ని కష్టాలు వచ్చినా ఎర్రజెండాని వదలని ధైర్య సాలి సంఘ భత్తుల వెంకటరెడ్డి అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు కొనియాడారు. గురువారం కూసుమంచి మండలం గైగో లపల్లి గ్రామంలో సిపిఐ సీనియర్ నాయ కులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు సంఘ భత్తుల వెంక టరెడ్డి సంస్మరణ సభ సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండెపొంగు మల్లేష్ అధ్యక్షతన జరిగింది. తొలిత సంఘ భక్తుల వెంకటరెడ్డి చిత్రపటానికి సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి, నంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ తన చిరుప్రాయంలో 12 సంవత్సరాల వయసులో కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితుడు అయిన నాటినుండి 97 సంవత్సరాల కాలంలో మరణించేంతవరకు కూడా సిపిఐ ని వదల కుండా పోరాడిన ధైర్యశాలి ధీరుడు సంఘ భత్తు ల వెంకటరెడ్డి అని అన్నారు. తాను విద్యార్థి సంఘంలో పనిచేస్తున్న నాటినుండి మరణించే వరకు ఆయనను గమనిస్తూ వస్తున్నానని ఏనాడు ఎవరి మీద ఏ రక మైన విమర్శ కూడా ఆయన చేయలేదన్నారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా మాట్లాడుతూ తనతోపాటు 1962 లో సంఘ భత్తుల వెంకటరెడ్డి ఆరున్నర సంవత్సరాలు పాటు జైల్లో ఉన్నాడని, జైల్లో ఖైదీలతో పాటు అధికారులు కూడా ఆయనను మెచ్చుకునే వారన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లా డుతూ ఓర్పుకు సహనానికి ప్రతిరూపం వెంకటరెడ్డి అని కొనియాడారు. ప్రస్తుతం ఉన్న యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాల న్నారు. చిన్న రిని సైతం మర్యాదగా ఆప్యాయంగా పిలిచేవాడని ఆయన గుర్తు చేశారు. తాను యువజన సంఘ నాయకుడుగా ఉన్న సమయంలో వెంకటరెడ్డి తో పరిచయం ఏర్పడిందని ఆనాటి నుండి నేటి వరకు ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని నడుస్తున్నానన్నారు. గైగో ల్లపల్లి గ్రామ ప్రజలు మరలా గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీని గెలిపిస్తేనే వెంకటరెడ్డికి ఘనమైన నివాళులర్పించినట్లు అవుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, అజ్మీర రామ్మూర్తి, తాటి వెంకటేశ్వర్లు, తోట రామాంజనేయులు, కర్నాటి భాను ప్రసాద్, మెడకంటి వెంకట రెడ్డి, రావి శివరామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికల రామకృష్ణ*తాటి నిర్మల, బానోతు రామకోటి, చెరుకుపల్లి భాస్కర్, మెడకంటి పెద్ద వెంకటరెడ్డి, మారిశెట్టి వెంకటేశ్వర్లు, నంబూరి శంకర్రావు*, సిపిఎం సీనియర్ నాయకులు కోర్తట్ల పాపులు, సంఘ భత్తుల వెంకటరెడ్డి కుమారులు వినోధర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి సీపీఐ కూసుమంచి మండల కార్యదర్శి భూక్యా నరసింహ, మండల సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు తిమ్మిడి హను మంతరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్టే గురవయ్య, సిపిఐ గైగోల్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య, లాల్ సింగ్ తండా కార్యదర్శి భూక్యా శ్రీకాంత్ , సంధ్య తండా కార్యదర్శి సుక్య నాయక్, నాయకులు జిల్లా శంకర్, జిల్లా సైదులు, జిల్లా నాగరాజు , ధరావత్ మల్సూర్, భూక్యా నెహ్రూ, జిల్లా లాల్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపించండి

-సిపిఐ ఇంటింటి ప్రచారం



ప్రజాపక్షం/ ఖమ్మం : మే 13న 18వ పార్లమెంటుకు జరిగే ఎన్నికల్లో కాంగ్రె స్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించా లని తెలంగాణ మహిళా సమాఖ్య అధ్య క్షురాలు పోటు కళావతి విజ్ఞప్తి చేశారు. 51వ డివిజన్‌లో సిపిఐ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి వెళ్లి హస్తం గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని బిజెపికి బీ టీమ్‌గా వ్యవహరించిందని ఆరోపించారు. బిజెపి ప్రవేశ పెట్టిన ప్రతి ప్రజా వ్యతిరేక బిల్లుకు బిఆర్‌ఎస్ మద్దతునిచ్చిందన్నారు. బిఆర్‌ఎస్‌కు ఓటేస్తే బిజెపికి వేసినట్లేనని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించడం ద్వారా దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని పరిరక్షించిన వారవుతారని ఆమె తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఏఐటియుసి నాయకురాలు సిహెచ్ సీతామహాలక్ష్మి , సిపిఐ నాయకులు జ్వాలా నర్సింహారావు, జ్వాలా శ్రీను, అనసూయ, మణి, కళావతి, సోని, తులసి, రమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత

-కేసిఆర్ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం

-మీడియా సమావేశంలో ఎంపి వద్దిరాజు, ఎంఎల్‌సి తాతా మధు



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే వారి పాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమైం దని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్‌సి తాతా మధుసూదన్ తెలిపారు. గురువారం బిఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్‌ఎస్, కేసిఆర్ అవసరాన్ని ఆవశ్యకతను ప్రజలు గుర్తించారన్నారు. కేసి ఆర్ బస్సు యాత్రకు, రోడ్డు షోలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు.కేసిఆర్ పాల నను పోగొట్టుకున్నామన్న భావనలో ప్రజలు ఉన్నారన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగామని తెలిపారు. నేడు 150 రోజుల కాంగ్రెస్ పాలన తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇచ్చిన ఏ హామీని కాంగ్రెస్ సక్రమంగా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ తీరు వల్ల ప్రజలు, రైతులకు తాగు, సాగు నీటి కష్టాలు వచ్చాయ న్నారు. కరెంటు సరిగ్గా రావడం లేదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారానికి రెండు రోజులు మాత్రమే సమయం ఉందని ఓటర్లకు బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించాలని తెలిపారు. పోలింగ్ సమయంలో కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్ 13 సీట్లు గెలుచుకుంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

# తల్లాడ వెదుళ్ల చెరువు మాయమవుతుంది..!

-ఆక్రమణలతో ఉనికికే ప్రమాదం

-చోద్యం చూస్తున్న నీటిపారుదల శాఖ



ప్రజాపక్షం/ ఖమ్మం : తల్లాడ పట్టణానికి అనుకుని ఉండే వెదుళ్ల చెరువు మాయమవుతుంది. ఆక్రమణలతో ఇప్పుడు ఉనికికే ప్రమాదం ఏర్పడింది. బస్టాండ్‌కు అత్యంత సమీపంలో ఉండడం, ఇక్కడ ఎకరం కోట్ల రూపాయలు పలుకుతుండడంతో ఆక్రమణదారుల కన్ను వెదుళ్ల చెరువుపై పడింది. రెండు దశాబ్దాలుగా చెరువు క్రమేపి ఆక్రమణకు గురై ఆక్రమణల్లో భవనాలు వెలుస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే లేదా మీడి యాలో వార్తలు వచ్చినప్పుడు అలా ఒక్కసారి వెళ్లి ఓ ఫోటో దిగి అధికా రులు చేతులు దులిపేసుకుంటున్నారు. గతంలో అక్రమణలకు సంబం ధించి ఆరోపణలు వచ్చినప్పుడు ఆర్డీవో స్థాయి అధికారి విచారణ జరి పినా, నివేదికలు ఇచ్చినా అంగుళం ఆక్రమణను కూడా తొలగించ లేదు. ప్రభుత్వం వైపు నుంచి ఏ చర్యలు లేకపోవడంతో ఒక్కక్కరుగా చెరువు లోతట్టుకు చొచ్చుకుపోయి అక్రమణలకు పాల్పడుతున్నారు. ఒకప్పుడు 75 ఎకరాల విస్తీర్ణం కలిగిన చెరువు లోతట్టు ఇప్పుడు అందులో మూడో వంతు కూడా లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. అక్రమణలకు సంబంధించి నీటిపారుదల శాఖాధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారన్న ఆరోపణలు సైతం వినపడుతున్నాయి. ఆక్రమణ దారులతో అధికారులు చేతులు కలపడం వల్లే వెదుళ్ల చెరువు ఉనికికే ప్రమాదం ఏర్పడిందని మరి కొద్ది రోజులు అధికార యంత్రాంగం ఇదే రీతిలో మౌనం పాటిస్తే అసలు చెరువు ఆనవాళ్లే ఉండవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి వెదుళ్ల చెరువును కాపాడాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల్లో పెద్ద పెద్ద చెరువులే ఎండి పోగా మిగిలిన చెరువుల్లో ఇప్పటికీ నీళ్లు ఉండడం విశేషం. ఇటువంటి చెరువును కాపాడాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. ఈ చెరువు ఆక్రమణలకు గురికాకుండా నీటితో నింపితే తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీతో పాటు సమీప గ్రామాల్లో భూ గర్భ జల నీటి మట్టం పెరు గుతుందని స్థానికులు తెలిపారు. అధికార యంత్రాంగం చర్యలు తీసు కోకపోతే ఆందోళనలు చేపడతామని పలువురు హెచ్చరించారు.

# మాజీ మంత్రి అజయ్ పరామర్శ

ప్రజాపక్షం/ ఖమ్మం : మున్నేటిలో పడి మరణించిన హరీష్, లోకేష్ మృతదేహాలను రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గురువారం పరామర్శించి మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. అత్యంత దురదృష్టకర ఘటన అని భవిష్యత్తు కలిగిన చిన్నారులు మరణించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని అజయ్‌కుమార్ కోరారు.

# ఏ మాత్రం నిర్లక్ష్యం వద్దు

-ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్



ప్రజాపక్షం/బూర్గంపాడు: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సరిహద్దులలో ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్‌లలో పని చేసే బృందాలు చాలా పగడ్బందీగా ఉండి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన డబ్బు, మద్యం, గంజాయి లాంటి వస్తువులు సరఫరా అయ్యే అవకాశం ఉంటుందని ఎన్ని కల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్ అన్నారు. గురువారం మోరంపల్లిబంజర్‌లోని అంతరాష్ట్ర చెక్‌పోస్టును ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్‌తో కలిసి ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకౌంటింగ్ బృందాలు, వీడియో సర్వేయింట్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల తేదీ దగ్గర పడుతున్నందున ఎంపి బరిలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను ప్రలోభపెట్టడానికి డబ్బు, మద్యం రవాణా చేసే అవకావం ఉన్నందున, మోటార్ సైకిల్ మొదలుకొని పెద్ద వాహా నాల వరకు క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. తనిఖీల్లో పట్టుబడ్డ డబ్బు, ఇతర వస్తువులు ప్రతీదీ రికార్డులో పొందుపరచాలని, ప్రతిదీ వీడియో కవరేజ్ చేయాలన్నారు. అనంతరం సారపాకలోని బిపిఎల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆరు పోలింగ్ స్టేషన్లను పరిశీలించి ప్రతి పోలింగ్ స్టేషన్‌లో తప్పని సరిగా కరెంటు, మంచినీటి సౌకర్యం, మెడికల్ క్యాంపులు, పోలింగ్ సిబ్బందికి ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, అలాగే పోలింగ్ స్టేషన్‌లో ముందు ఓటర్లు బార్లు తీరి ఉన్నప్పుడు వారికి ఎండలు తగలకుండా షామియానాలు ఏర్పాటు చేయా లని, మంచినీరు మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని అందుకు సిబ్బందిని ఏర్పాటు చేయాల న్నారు. ఈకార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, బూర్గంపాడు తహసీల్దార్ ముజా హిద్, మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, ఇతర రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో పలువురి చేరిక

**జెడ్పిటిసి సహా పలువురిని పార్టీలో చేర్చుకున్న పొంగులేటి**



ప్రజాపక్షం/ ఖమ్మం : వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. పొంగులేట సమక్షంలో గురువారం పలు వురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరిని పొంగులేటి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. లక్ష్మీ దేవిపల్లి జెడ్పిటిసి మేరెడ్డి వసంత, ప్రశాంతినగర్ నగర ఎంపిటిసి ముక్కెర శిరీష తో పాటు పలు వురు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరిని మన సారా ఆహ్వానిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.

**జన్నారంలో...**

నేలకొండపల్లి మండలం జన్నారం గ్రామానికి చెందిన పలు పార్టీల వారు గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రసాదరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సొసైటీ చైర్మన్ మానుకొండ లక్ష్మణరావు, ఎంఆర్‌పిఎస్ నాయకులు సైదులు తదితరులు కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉన్నారు.

**కాంగ్రెస్‌కు మైనార్టీల మద్దతు...**

ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు మద్దతుగా నిలుస్తుందని ఈసారి ఎన్నికల్లోను కాంగ్రెస్‌కే మద్దతు ఇస్తామని ముస్లిం మైనార్టీలు ప్రకటించారు. తుమ్మలగడ్డ మసీదు వెనక ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో రఘురాంరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లింలు భారీ మెజార్టీతో గెలిపిస్తామని రఘురాంరెడ్డికి హామీ ఇచ్చారు.

**తల్లాడలో ...**

తల్లాడలో గురువారం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. సత్తుపల్లి ఎంఎల్ఎ మట్టా రాగమయి, విద్యా మౌలిక వసతుల చైర్మన్ మువ్వా విజయ్‌బాబుతో కలిసి పలు ఆత్మీయ సమ్మేళ నాలలో పాల్గొన్నారు. బిజెపి, బిఆర్‌ఎస్‌లు సంక్షేమాన్ని మరిచిపోయా రని సంక్షేమం కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఈ సందర్భంగా రఘురాంరెడ్డి కోరారు. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ అభిమానులు ఆత్మీయ సమ్మేళనాలకు హాజరయ్యారు.